RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 173 | సోమవారం ,13, జనవరి, 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-

# కైట్స్ ఫెస్టివల్ ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్: సంక్రాంతి సందర్భంగా ఇంటర్నేషనల్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ సోమవారం నుంచి మూడు రోజులపాటు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ సోమవారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభించనున్నారు. 19 దేశాల నుంచి 47 మంది ఇంటర్నేషనల్ ప్రొఫెషనల్ కైట్ ఫ్లైయర్స్ ఫెస్టివల్‌లో పాల్గొననున్నారు. అలాగే14 రాష్ట్రాల నుంచి కైట్ ఫెస్టివల్‌లో 54 మంది నేషనల్ ప్రొఫెషనల్ కైట్ ఫ్లైయర్స్ పాల్గొంటారు. నోరూరించే పిండి వంటలతో స్వీట్ ఫెస్టివల్ కూడా ప్రారంభమవుతుంది. కాగా పతంగుల పండుగకు వేళయింది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో నగరంలో సోమవారం నుంచి మూడురోజుల పాటు కైట్ ఫెస్టివల్ జరగనుంది. 7వ అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌ను రాష్ట్ర పర్యాటక, భాషా సాంస్కృతిక శాఖ నిర్వహిస్తోంది. అంతర్జాతీయ, అంతర్రాష్ట్రాల్లో పతంగులు ఎగురవేసే కైట్ ఫ్లైయర్స్‌ను ఆహ్వానిస్తూ హైదరాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్స్‌లో ఈ వేడుకలను నిర్వహిస్తోంది.

పతంగుల పండుగకు ఇండోనేషియా, స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా, శ్రీలంక, కెనడా, కంబోడియా, స్కాట్లాండ్, థాయిలాండ్, కొరియా, ఫిలిప్పీన్స్, వియత్నాం, మలేషియా, ఇటలీ, తైవాన్, సౌత్ ఆఫ్రికా, నెదర్లాండ్స్, తదితర దేశాలకు చెందిన 50 మంది కైట్ ఫ్లైయర్స్ హాజరవుతున్నారు. కాగా వారితో పాటు గుజరాత్, పంజాబ్, తమిళనాడు, కేరళ, హరియాణా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తదితర రాష్ట్రాలకుకు చెందిన 60 మంది క్రీడాకారులు తరలిరానున్నారు. వీటిని తిలకించే సందర్శకుల కోసం షామియానా టెంట్లు, తాగునీటి ఏర్పాట్లను చేస్తున్నామని, పిల్లల కోసం ఆట వస్తువులను అందుబాటులో ఉంచామని అధికారులు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 10 నుంచి రాత్రి 8 గంటల వరకు పతంగుల ప్రదర్శన ఉండనుంది.

**నోరూరించనున్న స్వీట్లు..**

కైట్ ఫెస్టివల్‌తో పాటు స్వీట్ల పండుగను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. తెలుగు ప్రజలు ఇళ్లలో తయారు చేసుకునే పిండి వంటలతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన సంప్రదాయ వంటలు, స్వీట్లను ఇందులో పరిచయం చేయనున్నామని, ఈ మేరకు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 1100 జాతీయ, అంతర్జాతీయ స్వీట్లు, పిండి వంటలను అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. ఈసారి ఇరాన్, తుర్కియే, అఫ్ఘనిస్తాన్‌తో పాటు మరో తొమ్మిది దేశాలకు చెందిన 700 మంది హోమ్ మేకర్స్ ప్రదర్శనలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు సుమారు 15 లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉందని, ఉచిత ప్రవేశం ఉంటుందని అధికారులు తెలిపారు.





# ఎవరి అనుభవాన్నైనా వినియోగించుకుంటాం

- తెలంగాణ ఎదుగుదలే మాకు ముఖ్యం
- కేంద్రం సహకరిస్తేనే రాష్ట్రాల అభివృద్ధి సాధ్యం
- ఉనిక పుస్తకావిష్కరణ సభలో సీఎం రేవంత్ వ్యాఖ్యలు
- హాజరైన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, తదితరులు

హైదరాబాద్,జనవరి11ఉదయం (ప్రతినిధి): "విపక్ష నేతలు అయినా.. అవసరం ఉన్నచోట వారి అనుభవాన్ని వినియోగించుకుంటాం. తెలంగాణ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని కృషి చేస్తున్నాం. మెట్రో, రీజనల్ రింగ్‌రోడ్డు విషయంలో కేంద్రం సహకరించాలని ప్రధాని మోదీని కోరాను. కేంద్రం సహకరిస్తేనే.. రాష్ట్రాల అభివృద్ధి పరిపూర్ణమవుతుంది. హైదరాబాద్ మెట్రోకు అనుమతులు తెచ్చుకోవాల్సిన అవసరముంది. ఒకప్పుడు రెండోస్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో.. నేడు 9వ స్థానానికి పడిపోయింది. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కొన్ని రాష్ట్రాల్లో అన్ని పార్టీలు కలిసి పోరాడుతున్నాయి. మనం పోటీ పడాల్సింది అమరావతితో కాదు.. ప్రపంచస్థాయి నగరాలతో" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు అనుభవం రాష్ట్రానికి చాలా అవసరమని ఆయన తెలిపారు. తనకు ఎలాంటి భేషజాలు లేవని.. ఎవరి సలహాలనైనా స్వీకరిస్తానని చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లో విద్యాసాగర్‌రావు ఆత్మకథ 'ఉనిక' పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం సీఎం మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొన్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ... విద్యాసాగర్‌రావుతో 40 ఏళ్లు కలిసి పనిచేశానని..



ఆయనతో ఏనాడూ మనస్పర్థలు రాలేదని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు. నేతల మధ్య భిన్నాభిప్రాయాలు ఉండొచ్చని.. మనస్పర్థలు మాత్రం ఉండకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఏబీవీపీ, భాజపా ఎదుగుదలకు విద్యాసాగర్‌రావు ఎంతో కృషి చేశారన్నారు.

గోదావరి జలాలను మళ్లిస్తే తప్ప తెలంగాణ బతుకు లేదని ఎన్నో ఏళ్ల క్రితమే విద్యాసాగర్‌రావు చెప్పారని గుర్తుచేశారు. రాయలసీమకూ 100 టీఎంసీలు తరలించాలని ఆయన ఆకాంక్షించారన్నారు. నేతలు ఎవరు ఏ పార్టీలో ఉన్నా జాతీయ భావన ఉంటుందని మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు అన్నారు. ఎన్ని అవమానాలు ఎదుర్కొన్నా..

భారతీయతను వదులుకోకూడదని అంబేద్కర్ బౌద్ధమతంలో చేరారని చెప్పారు. తన ఆత్మకథ 'ఉనిక' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో విద్యాసాగర్‌రావు మాట్లాడారు. శ్రీపాదరావు ఎల్లంపల్లి ప్రాజెక్టు కోసం ఎంతో కృషిచేశారని.. అందుకే ఆ ప్రాజెక్టుకు ఆయన పేరు పెట్టాలని భాజపా తీర్మానం చేసిందన్నారు. రథయాత్ర సమయంలో అశ్వమేధ యాగం చేస్తున్నారని అద్వాణీని ఎన్టీఆర్ మెచ్చుకున్నారని చెప్పారు. ఎన్టీఆర్ తన సినిమాల్లో బీసీ వాదాన్ని సమర్థంగా తెరకెక్కించారన్నారు.

ఇంకా దేశంలో ఐదో వంతు పేదరికం ఉందని.. దానికి పరిష్కారం చూపాలన్నారు. యువతలోని శ్రమశక్తిని బయటకు తీయడమే ఇప్పటి నేతలకు అసలైన సవాల్ అని చెప్పారు. వారిని ప్రోత్సహించకపోతే గంజాయి వంటి దురలవాట్లకు లోనవుతారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 'హైడ్రా' ఆలోచన అభినందనీయమని కొనియాడారు. గిరిజన ప్రాంతాల్లో రూ.వేల కోట్ల విలువైన సంపద ఉందని.. దాన్ని వెలికితీసి వారి అభివృద్ధికి వినియోగించాలని కోరారు. హైడ్రా తరహాలో గిరిజన భూ సమస్యల పరిష్కారానికి ఓ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు.

# పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మరో కీలక నిర్ణయం



- ఆన్లైన్లో నే ఉద్యోగుల సమస్యల పరిష్కారం
- సమయం, వ్యయ ప్రయాసలకు ఫుల్ స్టాప్
- ప్రతినెల రెండో, నాలుగో శుక్రవారాల్లో ఉద్యోగ సమస్యలపై ఆన్లైన్ మీటింగ్
- మంత్రి సీతక్క ఆదేశాలతో ఏర్పాట్లు పూర్తి చేసిన ఉన్నతాధికారులు
- ఈనెల నాలుగో శుక్రవారం, 24 తేదీన తొలి సమావేశం నిర్వహణకు ఏర్పాట్లు
- హాజరుకానున్న మంత్రి సీతక్క
- నూతన విధానంలో ఉద్యోగ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుంది - మంత్రి సీతక్క

హైదరాబాద్,జనవరి11ఉదయం (ప్రతినిధి): ఎన్నో అంశాల్లో ఇతర శాఖలకు ఆదర్శంగా నిలుస్తున్న పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ.. తాజాగా ఉద్యోగుల సర్వీస్ అంశాల్లో ఎదురవుతున్న సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని నిర్ణయించింది. %ళాతీ ఉ=న% శాఖలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సచివాలయం చుట్టూ తిరగకుండా ఉండేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు తరచూ సచివాలయం, పంచాయతీ రాజ్ కమిషనరేట్ల చుట్టూ తిరగడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి. క్షేత్రస్థాయిలో పనులకు ఆటంకం కలగడంతో పాటు, హైదరాబాదులో ఉన్నతాధికారుల సమయం వృధా అవుతుంది.

అందుకే ఉద్యోగుల సమయం, వ్యయ ప్రయాసలకు చెక్ పెట్టేలా నూతన విధానాన్ని రూపొందించింది. ఉద్యోగుల సమస్యలు, సర్వీస్ అంశాల పరిష్కారానికి ఆన్లైన్ విధానాన్ని అవలంబిస్తారు. ఈ విధానం ప్రకారం ప్రతి నెల రెండో, నాలుగో శుక్ర వారాల్లో మధ్యాహ్నం మూడు నుంచి నాలుగు వరకు... ఓ గంట పాటు ఉద్యోగుల సమస్యలపై ఆన్లైన్ సమావేశం నిర్వహిస్తారు. పంచాయతీ రాజ్ శాఖ ఇచ్చే వెబ్ లింక్ ద్వారా... సమస్యలున్న ఉద్యోగులు జాయిన్ అయ్యి తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావచ్చు. శాఖ హెడ్ ఆఫీస్ స్థాయిలో పెండింగ్లో ఉన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొస్తే.. ఆ సమస్యకు పరిష్కార మార్గం చూపుతారు. ఆన్లైన్ సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, serp ceo దివ్య దేవరాజన్, prrd డైరెక్టర్ సృజన, మిషన్ భగీరథ, రూరల్ ఇంజనీరింగ్ enc లు అందుబాటులో ఉంటారు. అవసరమైతే మంత్రి సీతక్క సైతం ఆన్లైన్ సమావేశానికి హాజరవుతారు.

ఈ ఆన్లైన్ సమావేశంలో ఉద్యోగుల సమస్యలు విని సత్వర పరిష్కారం చూపుతారు. పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేస్తారు. సమస్యలు ఉన్న ఉద్యోగులు, ఏవైనా పత్రాలు సమర్పించదల్చుకుంటే ప్రత్యేక మెయిల్ ఐడి ని, వాట్సాప్ నెంబర్ ను అందుబాటులోకి తెచ్చారు.

ఆన్లైన్ విధానంలో ఉద్యోగ సమస్యలను పరిష్కరించడం ద్వారా ఎంతో సమయం, శ్రమ వ్యయం ఆదా అవుతుంది. అటు ఉన్నతాధికారులు సైతం శాఖ పరమైన అంశాలపై ఫోకస్ పెట్టే వెసులుబాటు ఉంటుంది. తద్వారా పంచాయతీ రాజ్ శాఖ వేగవంతంగా అనుకున్న లక్ష్యాలను చేరుకోగలుగుతుంది.

మంత్రి సీతక్క

గ్రామీణ ప్రాంతా ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నూతన విధానాన్ని అమలుపరుస్తున్నాం. ఇక హైదరాబాద్ రాకుండానే ఉద్యోగులు ఆన్లైన్లోనే తమ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చు. తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పాలన పరుగులు పెడుతోంది. గ్రామీణ ఉద్యోగులు చురుగ్గా పనిచేస్తే ప్రభుత్వ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువవుతాయి. శాఖకు సంబంధించిన ఉన్నతాధికారులంతా ఆన్లైన్ మీటింగ్ లో అందుబాటులో ఉంటారు. కాబట్టి ఎలాంటి సమన్వయ లోపం లేకుండా వెను వెంటనే ఉద్యోగ సమస్యలకు, సర్వీస్ మ్యాటర్ల కు పరిష్కార మార్గం లభిస్తుంది. సచివాలయంలోని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో, కమిషనరేట్ కార్యాలయం స్థాయిలో పెండింగ్లో ఉన్న సమస్యలకు ఆన్లైన్ గ్రీవెన్స్ విధానం సత్వర పరిష్కారం చూపిస్తోందన్న నమ్మకం ఉంది. ఈ అవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి.

## ఎం ఎస్ పి డప్పు, దరువుతో ప్రచారం




నర్సంపేటలో మహాజన సోషలిస్ట్ పార్టీ అధ్యక్షుడు ప్రణయ్ దీప్ మాదిగ ఆధ్వర్యంలో డప్పులతో ప్రచారం చేపట్టారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టడంపై జాతీయ నాయకుడు మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించే సభ విజయవంతం చేయాలని, దళితులతో కలిసి ప్రణయ డబ్బు దరువు వేశారు. ఈ కార్యక్రమంలో విజయ్, రాజశేఖర్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కౌన్సిల్ మెంబర్ గా బుట్టి. కుమార స్వామి



హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి పెద్దోళ్ల గంగారెడ్డి సంగెం మండలం గవిచర్ల గ్రామానికి చెందిన బుట్టి కుమార స్వామిని హనుమకొండ జిల్లా కౌన్సిల్ మెంబర్గా ప్రకటించడం జరిగింది. కుమారస్వామి భారతీయ జనతా పార్టీలో మండల ప్రధాన కార్యదర్శిగా, మండల అధ్యక్షునిగా, పనిచేయడం జరిగింది పార్టీ కోసం ఎనలేని సేవలు చేసి పార్టీని బలోపేతానికి ఎంతగానో కృషిచేసిన సందర్భంగా పార్టీ అవకాశం కల్పించింది. ఈ అవకాశం ఇచ్చినందుకు జిల్లా ,రాష్ట్ర పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నర్సంపేట ప్రధాన రహదారిపై విపరీతమైన పొగ మంచు



నర్సంపేట మల్లంపల్లి ప్రధాన రహదారిపై ఉదయం 7 గంటలకు విపరీతమైన పొగ మంచు కమ్ముకుంది. దీంతో ఈ రూట్లో ప్రయాణించే వాహనదారులు వారు లైట్లు వేసుకొని వెళ్తున్నారు. చూడముచ్చటగా ఉన్న చిత్రాన్ని పలువురు సెల్ఫోన్లో బంధించుకున్నారు.

# మన మడక క్యాలెండర్ ఆవిష్కరణ



ఓదెల మండలంలోని మడక గ్రామం సమాచారంతో పాటు గ్రామానికి చెందిన అనేక విశేషాంశాలతో రూపొందించిన మన మడక క్యాలెండర్ ను నేడు గ్రామ వంచాయతీ కార్యాలయంలో జాతీయస్థాయి అవార్డు సాధించిన మంథని మండలం నాగారం గ్రామ సర్పంచ్ బూడిద మల్లేశం ఆవిష్కరించారు. ఆవిష్కరణ అనంతరం మొట్టమొదటి క్యాలెండర్ ను గ్రామపంచాయ తీలో కీలకంగా పనిచేసే పారిశుధ్య సిబ్బందికి బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో రాజకీయాలు ఎలా ఉన్నప్పటికీ ప్రజలు సమిష్టిగా శ్రమిస్తే విజయం సాధ్యపడుతుందని తెలిపారు. గ్రామాభివృద్ధిలో సమాచారం కీలక పాత్ర వహిస్తుందని ,మడక గ్రామానికి సంబంధించిన సమస్త సమాచారాన్ని మన మడక క్యాలెండర్ లో పొందుపరచడం ప్రశంసనీయమన్నారు.గ్రామ సమాచారాన్ని ఉపయోగించుకుని ప్రజలందరి సహకారం, భాగస్వామ్యంతో సమిష్టిగా శ్రమిస్తే గ్రామాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. క్యాలెండర్ రూపకర్త నోముల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. తమ తండ్రి కరోనా కాటుకు బలి కావడం కుటుంబాన్ని కలిచివేసిందని, ఆయన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఏదైనా ఒక ప్రజోపయోగ కార్యక్రమాన్ని నిర్వహించాలనే లక్ష్యంతో గ్రామస్తులందరి ఇండ్లలో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా క్యాలెండర్ ను రూపొందించి ఉచితంగా గ్రామంలో ప్రతి ఇంటికి అందజేస్తున్నామని తెలిపారు. సమాచారం ఆయుధం వంటిదని, సమాచారం ఆధారంగా ప్రజలు తమలోటుపాట్లను గుర్తించి గ్రామాభివృద్ధిలో కీలక భాగస్వామ్యం వహించి కృషి చేయాలని కోరారు. ఈ క్యాలెండర్ రూపకల్పనకు అవసరమైన సమాచార సేకరణలో తనకు సహకరించిన కోట సురేందర్ రెడ్డి, రాపోలు బాపూరావు ఆవాల ప్రసాద్ మరియు గ్రామపంచాయతీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఆవిష్కరణ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి అజ్మీర జ్యోతి సభాధ్యక్షత వహించగా గ్రామపంచాయతీ శిక్షణా నిపుణులు కోట సురేందర్ రెడ్డి సంధానకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ.. తమకు వ్యక్తిగత రాజకీయాలు ఎలా ఉన్నప్పటికీ గ్రామాభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేస్తామని సభా వేదికపై ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు కొమురయ్య గౌడ్, మాజీ ఎంపిటిసిలు రాపోలు హనుమంతరావు, ఆవుల ముత్తయ్య, నేహా కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ పల్నాటి దేవేందర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ నందా క్రాంతి కుమార్, పాల సంఘం చైర్మన్ గుడిపాటి కేశవరెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకులు శ్రీకాంత్ గౌడ్, నోముల ఇంద్రారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి గోశిక రాజేశం, బీఆర్ఎస్ నాయకులు వివిధ సంఘాల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

**గ్రామ క్యాలెండర్ విశేషాలు**

ఈ క్యాలెండర్ లో గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు మరియు ఎంపీటీసీ లందరి ఫోటోలు ఉన్నాయి.

గ్రామస్థాయిలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులైన పాఠశాల హెడ్ మాస్టర్, అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎం, పోస్టుమాస్టర్,గ్రామపంచాయతీ వైద్య సిబ్బంది, తదితరుల ఫోటోలు ఉన్నాయి.

గ్రామ జనాభా, ఓటర్లు, రేషన్ కార్డుల సంఖ్య, ఉపాధి హామీ జాబ్ కార్డులు ,ఆసరా పెన్షన్ దార్ల సంఖ్య , గ్రామంలోని రెవెన్యూ సర్వే నంబర్లు, ట్రాక్టర్లు, ఆటోలు, జెసిబి లు హార్వెస్టర్ల సంఖ్య మొదలైన వివరాలన్నీ ఉన్నాయి.

గ్రామీణులను ఉత్తేజపరిచే 8 సూక్తులు ఉన్నాయి.

గ్రామంలోని సుందర ప్రకృతి వనరులైన గుట్ట, మానేరు నది, పచ్చని పొలాలు డ్రోన్ షాట్ ల ద్వారా చిత్రీకరించిన ఫోటోలు ఉన్నాయి.

గ్రామంలో వివిధ కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తుల సుమారు 100మంది పేర్లు ,వృత్తి, ఫోన్ నెంబర్లు క్యాలెండర్ పై ముద్రించారు.

# మరిపెడ లో ఎడిఎంఎస్ విద్యుత్ చార్జింగ్ బైక్ షోరూం ఓపెన్ చేసిన ఎమ్మెల్యే ...

**- విద్యుత్ వాహనాల కొనుగోలు పర్యావరణానికి ఎంతో మేలు ఎమ్మెల్యే రామచంద్రనాయక్**



డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండల కేంద్రంలోస్టార్ ఏ... ద్విచక్ర వాహనాలను డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ప్రారంభించారు. అనంతరం విలేకరుల సమావేశంలో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ ధరలు వాహన వినియోగధారులను భయపెడుతున్నాయి, కావున విద్యుత్ ఛార్జింగ్ తో నడిచే వాహనాలు కొనుగోలు చేయడం వలన పర్యావరణ హితముతో పాటు ఆర్థిక లాభం కూడా చేకూర్తుందని అన్నారు,విద్యుత్ వాహనాలు కొనుగోలు చేసిన వారికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఫీజు పూర్తి మినహాయింపు ఇవ్వడమైనది, ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకొని విద్యుత్ వాహనాలు కొనుగోలు చేసి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ యూత్ నూకల అభినవ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు వంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, మాజీ సర్పంచ్ పానుగోత్ రాంలాల్,మాజీ ఎంపీటీసీ గంధశిరి అంబరీష, మాజీ సర్పంచ్ బానోత్ కృష్ణ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గూగులోత్ రవి నాయక్,మహమ్మద్ అప్సర్, పట్టణ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఎండి అజీజ్, షేక్ అఫ్జల్, తొమ్మిదవ వార్డ్ మైనార్టీ నాయకులు షేక్ యాకుబ్ జానీ,పాషా,కారంపుడి ఉపేందర్ ముదిరెడ్డి నరేష్ రెడ్డి, అలవాల ఉపేందర్ మండల యూత్ నాయకులు జాటోత్ సురేష్ నాయక్, బంక ప్రమోద్,సర్వర్ పాషా, సాజీద్ ఎండీ, బయ్య లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబులకు అడ్డగా రైతు వేదిక.....




నర్సంపేట బస్టాండ్ సమీపంలోని వ్యవసాయ రైతు వేదిక మందుబాబులకు అండగా మారిందని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు. సాంబయ్య ఆరోపించారు. రైతుల కోసం ఏర్పాటు చేసిన రైతు వేదికలో రాత్రిపూట మద్యం తాగుతున్నారని, అనంతరం అక్కడే మందు బాటిల్లు, సీక్రెట్ ప్యాకెట్లు పడిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో రైతులకు ఇబ్బంది కలుగుతుందని దీనిపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ వేడుకలు

**- అతిథి మర్యాదలు..ఆత్మీయ పలకరింపులు.. ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు.**

**- గురువులకు ఘన సన్మానం**

**- కార్యక్రమానికి 5 వేల మంది హాజరు.**




పినపాక మండలంలోని ఏడూళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గత 50 ఏళ్లలో ఆ పాఠశాలలో విద్యనభ్యసించి, హాజరైన వారికి పూర్వ విద్యార్థుల కార్య నిర్వాహక కమిటీ మర్యాదలు చేశారు. వచ్చినవారు ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకుని అలనాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ ఎస్ బ్రహ్మారెడ్డి మాట్లాడారు. జాతీయ స్థాయిలో అత్యున్నత సర్వీసుల్లో సేవలంది స్తున్న ఐఆర్ఎస్ లు రాయ వెంకటేశ్వర్ రెడ్డి, కంది ప్రవీణ్, జడ్పీ సీఈఓ గా విధులు నిర్వహిస్తున్న హరిహరనాథ్, ఎన్నారైలుగా స్థిరపడ్డ కంది విశ్వ భరత్ లతో పాటు, పలువురు వైద్యులు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, న్యాయవాదులుగా, వ్యాపార వేత్తలు, ప్రజా ప్రతినిధులుగా ఈ పాఠశాల నుంచి చదువుకుని మంచి ప్రయోజకులు గా తయారయ్యారన్నారు. అనంతరం ఐ ఆర్ ఎస్ లు రాయ వెంకటేశ్వర్ రెడ్డి, కంది ప్రవీణ్ లు మాట్లాడారు. ఈ పాఠశాల నుంచి ఎంతో మంది విద్యావంతులు అత్యున్నత స్థాయిలో ఉన్నారని, భవిష్యత్తులో భవిష్యత్తులో ఇంకా ఎందరో విద్యావంతులు తయారు కావాలనే సదాశయం తో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలకు శాశ్వత క్రీడా మైదానాన్ని కూడా కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల లో పని చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. వేడుకల సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి సుమారు 5000 మంది హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు.

## గర్గుల్ పాఠశాలలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ జీపీల్




గర్గుల్ గ్రామం తేదీ 12.01.2024 నాడు ఉదయం 7 గ. కు జెడ్ పి హెచ్ ఎస్ గర్గుల్ పాఠశాలలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ జీపీల్ సీజన్ 3 ను టాస్ వేసి ప్రారంభించరు గర్గుల్ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నోముల మధుసూదన్ రెడ్డి ఈకార్యక్రమంలో ఎక్స్ సర్పంచ్ రవితేజ గౌడ్ నిర్వాహకులు క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ జీపీల్ తేదీ 12.01.2025 నుండి 15.01.2025 వరకు నిర్వహింస్తారని ఈ టోర్నమెంట్లో 6 జట్లు ను లీగ్ కం నాకౌట్ పద్ధతిలో టోర్నమెంట్ నిర్వహించబడును అని అన్నారు .

## ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పాలాభిషేకం



మునుగోడు మండల కేంద్రంలో చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది.తెలంగాణలో చేనేతలను రాష్ట్ర ప్రభుత్వం చేనేత అభయ హస్తం,నేతన్న భరోస,నేతన్న భీమ, పథకాలకు సంబందించిన,జీవో ప్రభుత్వం విడుదల చేసినందుకు కృతజ్ఞత గా చేనేత కార్మికులు పాలాభిషేకం చేసారు.ఈ కార్యక్రమంలో మండల కార్మిక సంఘ అధ్యక్షుడు చెరుకు సైదులు,కార్యదర్శి సింగం శివయ్య పట్టణ అధ్యక్షుడు చిలుకూరి మధు కార్యదర్శి కర్నాటి రాజు,జిల్లా ఉపాధ్యక్షుడు మిర్యాల అశోక్,మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,సింగం గిరి,ఆరేల్ల సైదులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాల్వాయి జితెందర రెడ్డి, చెన్నారెడ్డి,పలివెల మాజీ సర్పంచ్ చెరుకు జనార్ధన్,యూత్ కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి బడుగు శ్రవణ్ కుమార్,పలివెల మాజీ ఎంపీటీసీ చెరుకు మల్లయ్య,చేనేత కార్మిక సంఘం కార్యదర్శి చెరుపల్లి రాము,కొరిటికల్ అదక్షుడు,చెరుపల్లి లక్ష్మయ్య,సామల మహేష్,మేకల శ్రీనివాస్,ఇతర చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ కంఠమహేశ్వర గౌడ పరపతి సంఘం ఘనంగా ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

**-అధ్యక్షుడు చిర్ర సుమన్ గౌడ్**



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధి ముచ్చర్ల గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ ఆవరణంలో సంఘం యొక్క ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘం అధ్యక్షుడు చిర్ర సుమన్ గౌడ్ మాట్లాడుతూ పొదుపు అనేది వ్యక్తి యొక్క అభివృద్ధికి సహకరిస్తుందని అదేవిధంగా ఇతరులతో మానవత్వ సంబంధాలు ఏర్పడతాయని తెలియజేస్తూ సంఘం యొక్క అభివృద్ధికి కృషి చేసిన వారికి సంఘం బలోపితానికి సహకరించిన ప్రతి సభ్యునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా హాజరైన సభ్యులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోశాధికారి మదూరి మనోహర్ గౌడ్,చిర్ర రామన్న గౌడ్, తాబెట్టి రమేష్, రాజు, నాగరాజు,చలం,సంపత్, పున్నం,సత్యం,వెంకటేశ్వర్లు, దశరథం,శశిధర్,రాజ్ కుమార్, బుచ్చిరాజు,రాజేష్,వంశీ, తిరుమల్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## 17వ యూసఫ్ మెమోరియల్ క్రికెట్ కప్ పోటీలు

**- 2025 బూర్గంపాడు క్రికెట్ పోటీలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బూర్గంపహాడ్ యూసఫ్ యూత్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన యూసఫ్ మెమోరియల్ క్రికెట్ కప్ 2025 బూర్గంపహాడ్ క్రికెట్ టోర్నమెంట్ కి ఎమ్మెల్యే పాయంముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ క్రికెట్ పోటీలు ఇంత ఘనంగా నిర్వహించడంతో బూర్గంపాడు యూత్ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఇరుజట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని ఎమ్మెల్యే పాయం క్రికెట్ ఆడి టోర్నమెంట్ ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే పోటీలలో ప్రతి ఒక్కరు గెలుపే ధ్యేయంగా స్నేహపూర్వకంగా పాల్గొనాలని సూచించారు. క్రీడల వల్ల ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉండవచ్చని యువత చెడు మార్గంలో వెళ్లకుండా విద్య క్రీడలపై దృష్టి సాధించాలని తెలియజేశారు. ఒక గొప్ప స్నేహితుడు కోల్పోయిన ఆ స్నేహితుడి యొక్క పేరుపై అనేక మంచి కార్యక్రమాలు చేస్తున్న బూర్గంపాడు యూత్ సభ్యులను అభినందించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ కి ప్రైజ్ స్పాన్సర్ చేసిన సభ్యులను అభినందించారు. అనంతరం ఏఐసిసి అగ్రనేత ప్రియాంక గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ యొక్క కార్యక్రమానికి బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతికి ప్రతీక రంగవల్లులు : ఎమ్మెల్యే శ్రీ గణేష్...

**- మారేడుపల్లి షెనాయ్ క్రీడ మైదానంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిర్రబోయిన సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు...**



**కంటోన్మెంట్ తెలంగాణ సేన న్యూస్ 12:**

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చిర్రబోయిన సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం మోండా డివిజన్ మారేడుపల్లి లోని జిహెచ్ఎంసి క్రీడా మైదానంలో ముగ్గుల పోటీని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ హాజరై పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... విభిన్నమైన రంగులతో సంక్రాంతి పండగ సాంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా వేసిన ముగ్గులు ముచ్చట గొలిపాయని తెలిపారు. ఈ ముగ్గుల పోటీలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమలోని సృజనాత్మకతను, కళాత్మకతను, సామాజిక స్పృహను ముగ్గుల రూపంలో చూపించారని తెలిపారు. ప్రస్తుత బిజీ లైఫ్ లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మన సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు ఎంతగానో ఉపయోగపడతాయని అభిప్రాయ పడ్డారు. ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరినీ ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ ప్రజలందరికీ ఎమ్మెల్యే సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ పతంగులు ఎగరేసేటప్పుడు చైనా మాంజా వాడవద్దని విజ్ఞప్తి చేశారు. పండుగ సందర్భంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రోత్సహిస్తున్నం దుకు నిర్వాహకులు సంతోష్ యాదవ్ ను ఎమ్మెల్యే అభినం దించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంకి రవీందర్ బాబు, నాగేందర్ యాదవ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చింతలగూడెం గ్రామ ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు

**-మాజీ గ్రామ సర్పంచ్ ఆవుల రేణుక - గణేష్**



**చౌటుప్పల్ మండలం**

చింతలగూడెం గ్రామ ప్రజలకు భోగి మరియు సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన చింతలగూడెం గ్రామ మాజీ సర్పంచ్ ఆవుల రేణుక గణేష్. ఈ సందర్భంగా మాజీ గ్రామ సర్పంచ్ ఆవుల రేణుక గణేష్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు సుఖ, సంతోషాలతో జరుపుకోవాలని, ఈ పండుగలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రశాంతంగా, ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కోరారు.

# కాలనీల అభివృద్ధికి కొలన్ హన్మంత్ రెడ్డి కి వినతి



**కుత్బుల్లాపూర్, తెలంగాణ సేన న్యూస్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం పరధిలోని సుభాష్ చంద్ర బోస్ నగర్ ఎ. బి, రోడ మేస్త్రి నగర్ బి , శ్రీ రామ్ నగర్ ఎ, బేకర్ గడ్డ వాసులు సీసీ రోడ్ కొరకు మరియు ఇతర కాలనీల అభివృద్ధి కొరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించి పై అధికారులతో మాట్లాడి సమస్యని పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎండి లయక్, కాలనీ అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సమాధానం లేకనే ఉన్మాదపు దాడులు

**-భావప్రకటన స్వేచ్ఛ పై దాడి రాజ్యాంగంపై దాడి**
**-ప్రముఖ న్యాయవాది దర్శనం నర్సింహ్మా**



**నల్గొండ జిల్లా:**

నల్గొండ జిల్లా:ప్రజాస్వామ్య శక్తులు విసిరే ప్రశ్నలకు సమాధానం లేకనే ఉన్మాదపు దాడులకు తెగిస్తున్నారని,ప్రపంచంలో ఎక్కడాలేనంతగాగా భారతదేశం లో మతం పేరుతో మానవ హననం జరుగుతుందని అందులో భాగంగానే వీక్షణం వేణుగోపాల్ పై,మెర్సి మార్గరేట్,ఉపాధ్యాయుడైన రాములు పై జరిగిన దాడులేనని ప్రముఖ న్యాయవాది దర్శనం నర్సింహ్మా అన్నారు. ఆదివారం పట్టణంలోని స్వాతంత్ర్య సమరయోధుల భవన్ లో భావ ప్రకటన స్వేచ్ఛ–విద్వేషపు దాడులు అంశం పై ప్రజా సంఘాల ఐక్యవేదిక నల్లగొండ జిల్లా అధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శనం నర్సింహ్మా మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన శాస్త్రీయమైన హక్కులను,స్వేచ్ఛను, భావప్రకటనను విస్మరించి మతతత్వం తో ఊగిపోతూ రచయితల పై,కవుల పై,మేధావుల పై దాడులు పెరిగి పోతున్నాయని ఆవేధన వ్యక్తం చెశారు.ప్రజాస్వామిక విలువలను విస్మరించి అశాస్త్రీయమైన ఆలోచనలతో,మూస ధోరణి లో కొన్ని మూకలు భౌతిక దాడులకు బరితెగిస్తున్నాయని వారన్నారు.దాడులతో ప్రజాస్వామిక భావజాలాన్ని,సమానత్వ ఆలోచనలు చంపలేరని వారన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన 75 ఏండ్ల కాలలంలో ఈ దేశ ప్రజలందరు తమ తమ జీవన గమనంలో అనేక రకాల స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను హక్కులను అనుభవించారన్నారు.ఇంత కాలంలో రాజ్యాంగం రాజ్యాంగం ఏమి ఇచ్చింది.? ఇంకా ఈ దేశ ప్రజలు ఏమి కోరుకుంటున్నారు.? ఈదేశంలో పేదరికం, నిరుద్యోగాన్ని ఏలా అధిగమించాలో అధ్యయనం చేయకుండా బిజెపి, సంఘ్ ఫరివార్ శక్తులు మతం పేరుతో అధికారాన్నికి దగ్గర కావాలని దాడులకు తెగబడుతుందన్నారు.ఈ దేశంలో ప్రమాదంలో ఉన్నది మనిషి అని గ్రహించకుండా,హిందు మతం ప్రమాదం లో ఉందని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.మతపరమైన దాడులు ఏ రూపంలో ఉన్నా పౌర సమాజం సహించదన్నారు.హింసను ఏ మతం ప్రేరేపించినా పాలక ప్రభుత్వాలు నిరుద్వంధంగా అణిచివేయాలన్నారు.రాజ్యాంగం కల్పించిన లౌకిక భావజాలాన్ని కాపాడుకుంటామని,వ్యాప్తి చేస్తామని వారన్నారు.మతోన్మాద దాడులను సంఘటితంగా ఎదుర్కొంధామని అన్నారు. ఈ కార్యక్రమంలో సి. హెచ్ సుధాకర్ రెడ్డి, పన్నాల గోపాల్ రెడ్డి( టిజెఎస్)పందుల సైదులు(తెలంగాణ విద్యావంతుల వేదిక),కె.పర్వతాలు(బహుజన కమ్యూనిస్టు పార్టీ )కె.అనంతరెడ్డి(రైతు సంఘం నాయకులు)మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి వీరస్వామి,దశరథ,చింతమల్ల గురువయ్య,రాములు(ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ సమితి),ఇందూరి సాగర్(ప్రగతిశీల యువజన సంఘం),పి.వెంకులు,ఏడుకొండలు, వెంకటేశ్వర్లు,బాస్కర్ రెడ్డి,అలగ్జెండర్ తదితరులు ప్రసంగించి ముక్త కంఠంతో మతోన్మాదానికి అడ్డుకట్ట వేయాలన్నారు.

## ఆజం జాహి మిల్లు కార్మిక భవనం కూల్చివేసిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలి

**- వామపక్ష ప్రజాసంఘాల డిమాండ్**



**వరంగల్, తెలంగాణ సేన న్యూస్:**

ఆదివారం కాశిబుగ్గలో ప్రైవేట్ కమిటీ హాల్లో వామపక్ష, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమావేశం న్యూ డెమోక్రసీ పార్టీ బాధ్యులు గంగుల దయాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో టీపీఎఫ్ నాయకురాలు బి రమాదేవి మాట్లాడుతూ ఆజంజాహి మిల్లు కార్మిక భవనం కూల్చివేసిన ఓం నమశ్శివాయ, ఇంకా మిగతా బాధ్యులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్ర ప్రతాప్ ఏం సి పి ఐ యు, తెలంగాణ ప్రజాఫ్రంట్ అధ్యక్షులు జనగం కుమారస్వామి, సిపిఐ రవి, ఇనుముల శ్రీనివాస్ ఆజం జాహి మిల్ కార్మిక యూనియన్ అధ్యక్షులు, ఆరెల్లి కృష్ణ ఆజం జాహి మిల్లు ప్రధాన కార్యదర్శి, నున్న అప్పారావు న్యూ డెమోక్రసీ సిపిఐ ఎంఎల్ ,డాక్టర్ కొణతం కృష్ణ కాశీబుగ్గ జెవిసి కన్వీనర్, అక్కినపల్లి యాదగిరి సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ప్రధాన కార్యదర్శి, కాంపెల్లి ప్రవీణ్ పౌర హక్కుల సంఘం బాధ్యులు, కోడం కుమార్ విరసం, గద్దల శ్యామ్,గద్దల సంజీవ, గోషికొండ రవి ఆజం జాహి మిల్లు బదిలీ కార్మికులు, మా నాన్న ఆజం జాహి మిల్లు కార్మికుల బాధ్యులు ఆకిన వెంకటేశ్వర్లు ,గంజి సాంబయ్య వెంకటస్వామి చుంచు జగదీశ్వర్ ఉప్పలయ్య పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ సర్వధర్మ ప్రియుడిగా మార్చిన తల్లి జీజావుకు నివాళి



బహుజన రారాజు ఛత్రపతి శివాజీకి తొలి గురువు రాజమాత జిజావు గారెన్నది మర్వలేం. శివాజీ మహారాజ్ ని "రైతుల పక్షపాతి రాజు" గా తీర్చిదిద్దిన ఘనత తల్లీ జీజావు భోస్లే దే. అయితే తమ సామ్రాజ్యానికే అన్నం పెట్టే రైతులు సుఖంగా ఖుషిగా, సర్వ ధర్మాలు కల్సి ఉండాలన్నదే మాత జీజావు బాల శివాజీకి నూరిపోసిన అత్యోన్నతమైన మానవీయ విలువలు. కావున తమ యుద్ధ సైన్యంలో 30 శాతంపైగా ముస్లిం సోదరులను చేర్చడమే గాకుండా అందులో అతి ప్రముఖమైన స్థానాల్లో నియమించారు. ప్రవిత్ర ఖురాన్ గ్రంథంలో బోధించినట్లు ముస్లింలు "ఇమాందార్" గా వ్యవహరిస్తారని తల్లీ శివాజీకి బోధించిన చరిత్రవుంది. మరోవైపు 20శాతం దళితులను, 50శాతం మరాఠా బీసీలతో బలమైన సైన్యాన్ని నిర్మించిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. అయితే నేడు ఆమె ఆదర్శాలను ప్రభుత్వాలు అనుసరించాలని మూఢనమ్మకాల నిర్మూలన సంఘం ప్రముఖ నాయకులు అక్కినపెల్లి దుర్గేశ్ రజక్ కోరారు. ముంబై తెలంగాణ బహుజన ఫోరం, మూఢనమ్మకాల నిర్మూలన సంఘం సంయుక్తంగా ఆదివారం ముంబై బైకల్ల లోగల ఏకైక మాత జిజావు విగ్రహం వద్ద జయంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళి అర్పించారు. ఈ ఉత్సవంలో ప్రొఫెసర్ అకిఫ్ దాఫేదార్, జయేష్ రందివే, రిపబ్లికన్ నేత బాయి జోషి, వృందా ఉల్లారే, కవిత గాంగుర్డే, చేతన, ప్రజ్ఞా, సువర్ణ, కవిత, కార్మిక నేత సిరిపంగి రవీందర్, గాయకులు భీంరత్న మాలజీ, డి.రాజు మహారాజ్, చాంద్ అహ్మద్, మూలనివాసి మాలజీ తల్లి జిజావుకు నివాళి అర్పించారు.

# భారతీయ యువతకు స్ఫూర్తిప్రదాత స్వామీ వివేకానంద

**-శంతన్ రామరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి.**

**మహబూబాద్ టౌన్ తెలంగాణ సేన జనవరి 12**



ఆదివారం రోజున మహబూబాద్ పట్టణ కేంద్రంలో భారతీయ యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామీ వివేకానంద అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆదివారం నాడు స్థానిక వివేకానంద కూడలిలో స్వామీ వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ధరంసోత్ నారాయణ్ సింగ్ అధ్యక్షతన సిరిపురం వీరన్న ఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శంతన్ రామరాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ భాగవతం భక్తిమార్గాన్ని, మహాభారతం లక్ష్యసాధనను బోధిస్తే ఆధునిక భారతావనిలో స్వామివివేకానంద యువతను కార్యోన్ముఖులను చేసాడన్నారు. రామానుజాచార్యుల తర్వాత భారతీయ గొప్పదనాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు స్వామివివేకానంద అని కొనియాడారు. 1863లో ఇదేరోజున బెంగాల్ లో జన్మించిన వివేకానంద రామకృష్ణ పరమహంస శిష్యునిగా వేదాంత, యోగ, తత్వశాస్త్రాల్లో సమాజంపై తనదైన ముద్ర వేసిన గొప్ప ఆధ్యాత్మికవేత్త అని అన్నాడు. మన సంస్కృతీ సంప్రదాయాల పట్ల, దేశంపట్ల, తల్లిదండ్రులపట్ల విధేయత కలగగాలని ఉద్బోధించి యువతను సన్మార్గంలో పెట్టారన్నారు. గొప్ప వారసత్వ సంపదను భావితరాలకు అందించిన జ్ఞాని అని శ్లాఘించారు. వందలాది సంవత్సరాలుగా విదేశీ దండయాత్రలో నిద్రాణస్థితిలో ఉన్న భారతదేశాన్ని జాగృతం చెయ్యడమే కాకుండా తన ప్రసంగాలూ, వాదనలతో తన దేశ ప్రాచీన ఔన్నత్యాన్ని ప్రజ్వరిల్లజేసిన ఘనత వివేకానందుడిదని అన్నారు. ప్రపంచానికి పూజాగది అయిన భారతదేశాన్ని నిత్యం నిందించే పశ్చాత్య దేశాల్లో, అమెరికా, తూర్పు ఆసియా దేశాల్లో తన ప్రసంగాల ద్వారా వారిచే కొనియాడబడి దేశ ఖ్యాతిని పెంచిన మహోన్నతుడు వివేకానందుడని ప్రశంసించారు. నేటి యువతకు వివేకానంద బోధనలు దిక్సూచి అన్నారు ఇంకా ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండి సాయికిరణ్ నేత, గంద్రాతి మల్లేష్, తోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కీర్తనలతో శ్రీరామ భక్తి సామ్రాజ్యం



**సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్:**

శ్రీరామ భక్తి సామ్రాజ్యం వైకుంఠఏకాదశి పర్వదినం సందర్భంగా సైనిక్ పురి లోని శ్రీసాయిబాబా గుడిలో శ్రీ మల్లెల దక్షిణామూర్తి శిష్యబృందం శ్రీరామభక్తి సామ్రాజ్యం వారిచే కన్నుల పండువగా అందరి మనసులు నిండగా ఆ దేవదేవుని కీర్తనలతో బృందగానం జరుపబడింది. కార్యక్రమం దరిసేనామాయేను అని రాములవారి కీర్తనతో మొదలుపెట్టి, అమృతమైన రసగుళికలతో అందరి మనసులనూ రంజిలజేసి క్షీరాబ్ధికన్యకకు అంటూ ఆ అమ్మవారికి నీరాజనమిచ్చి ఆ అమ్మను మెప్పించి చివరిగా గరుడగమన తవ చరణకమల పాటతో ముగించి గుడిప్రాంగణమంతా ఆధ్యాత్మిక అనుభూతితోనింపి అందరినీ ఆనందింపజేశారు. ఆలయ కమిటీవారు శ్రీ దక్షిణామూర్తి ని సతీసమేతంగా గౌరవించి సన్మానించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జన్మనిచ్చిన తల్లిదండ్రులను చదువు నేర్పిన గురువులను విద్యాలయాలను జీవితంలో ఎప్పటికీ కూడా మరువకూడదని కొండపాక ఎంఈఓ. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కొండపాక మండలం దుద్దెడ ఉన్నత పాఠశాలలో2010– 2011 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం దుద్దెడలో నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గురువులను సత్కరించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన ఆత్మీయ సమ్మేళన సమావేశంలో ఎంఈఓ శ్రీనివాసరెడ్డి పాల్గొని మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలకు ఏదో ఒక రకంగా అండగా నిలవాలన్నారు. చదువు నేర్పిన బడిని మరవకూడదన్నారు.అప్పుడు ఈ పాఠశాలలో టీచర్లుగా ఉన్నవారు మాధవ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి ప్రస్తుతం ఎంఈఓ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వీరితోపాటు ఉపాధ్యాయులు తిరుపతి, ప్రసాద్, హనుమాన్ దాస్ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## యువతకు స్వామి వివేకానంద మాటలు ఎంతో స్ఫూర్తిదాయకం: ఎమ్మెల్యే కెపి వివేకానంద్

**కుత్బుల్లాపూర్, తెలంగాణ సేన న్యూస్ :**

127 – రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్ నందు స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "రక్తదాన మరియు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని" కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు, కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్ గారితో కలిసి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు మాట్లాడుతూ.... దేశ యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తి అని, వారి సూచించిన మార్గంలో వయనిస్తూ యువత బంగారు భవిష్యత్తును రూపొందించుకోవాలన్నారు. అనంతరం గాంధీనగర్ కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు జల్దా రాఘవులు గారిని వారి నివాసంలో కలిసిన ఎమ్మెల్యే గారు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, నాయకులు బాలు నేత, మాధవ రెడ్డి, ఆనంద్, సందీప్, సాయి, శ్రీకాంత్, రామచందర్, సతీష్ గట్టోజి, ఎర్వ సాయి కిరణ్ (బంటి), యాదవ రెడ్డి, గౌసుద్దిన్, స్వామి వివేకానంద యూత్ అధ్యక్షులు జల్దా లక్ష్మీనాథ్, సెక్రటరీ ఎల్లయ్య, అసోసియేషన్ సభ్యులు సత్యనారాయణ, శ్రీనివాస్, తిమ్మయ్య, నవీన్, వెంకట సాయి, వెంకటరమణ, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ కౌన్సిలర్ కిషన్ రావు జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్, తెలంగాణ సేన న్యూస్ :**

పెట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ కౌన్సిలర్ కిషన్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కిషన్ రావు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలువగా, ఎమ్మెల్యే గారు కిషన్ రావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
సోమవారం ,13, జనవరి, 2025

# సంక్రాంతి సంబరం... ఆకట్టుకున్న రంగవల్లులు..

**- మడ్ పోర్ట్ సిఖ్ విల్ జ్ లో బిజెపి నాయకుడు బియ్యం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు...**
**- విజేతలకు బహుమతులను అందజేసిన బోర్డు నామినేటర్ సభ్యుడు జే. రామకృష్ణ...**



కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 12 :
సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బిఎన్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో మూడో వార్డు లోని మడ్ ఫోర్ట్ సిఖ్ విలేజ్ లో ఆదివారం ముగ్గుల పోటీ లను అట్టహాసంగా నిర్వహించారు. ఈ పోటీలలో స్థానిక మహిళలు, యువతులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ బోదు నామినేటెడ్ సభ్యుడు జే. రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు వేసిన ముగ్గులను ఆయన పరిశీలించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆయన బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నామినేటర్ సభ్యుడు జే. రామకృష్ణ మాట్లాడుతూ.... నేటి ఆధునిక ప్రపంచంలో భావితరాలకు పండగల యొక్క విశిష్టతను తెలియజేసేందుకు గాను.... స్థానిక బిజెపి నాయకుడు బిఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గ బిజెపి పార్టీ వార్డు అధ్యక్షులను, మహిళలను నామినేటర్ సభ్యుడు జే. రామ కృష్ణ శాలువా తో సత్కరించారు.

# మహిళల సృజనాత్మకత వెలికి తీయడం కోసమే ముగ్గుల పోటీలు

**-మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి**
**-మార్కెట్ కమిటీ చైర్మన్ పాదురి శంకర్ రెడ్డి**



**శాలిగౌరారం, 12:**
శాలిగౌరారం మండల కేంద్రంలో శాలిగౌరారం గ్రామ పంచాయితీ నందు సంక్రాంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లకొండ పరమేశ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లికొండ గణేష్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకొస్తున్న తరుణంలో వారిలో ఉన్న సృజనాత్మకత వెలికితీయడం కోసం ముగ్గుల పోటీలు నిర్వహించడం సంతోషిందగ్గ విషయం అన్నారు.మొదటి బహుమతి నిమ్మల రాధిక కు చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణ, రెండవ బహుమతి బండారు స్వప్న కు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లకొండ పరమేష్ ,మూడవ బహుమతి గుడిపాటి మమతకు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ గణేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండపెల్లి కొమరయ్య, వల్లాల గ్రామ మాజీ సర్పంచ్ షేఖ్ ఇంతియాజ్, శాలిగౌరారం గ్రామ శాఖ కార్యదర్శి బండారి లింగయ్య,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూతటి సోమయ్య, టీపీసీసీ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ అన్నెబోయిన అనిల్ ,శ్రీరాందాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అల్లందేవిచెర్వు గ్రామ ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు

**-కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సుర్వి చంద్రం**

నారాయణపురం మండలం



నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామ ప్రజలందరికి భోగి, సంక్రాంతి , కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సుర్వి చంద్రం. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సుర్వి చంద్రం మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ, సంతోషంగా, సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో నూతన కాంతులు, సంతోషాలు నింపాలని కోరారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రశాంతంగా, భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందంగా జరుపుకోవాలని గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అల్లందేవిచెర్వు గ్రామ ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు

**- కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క శేఖర్**

నారాయణపురం మండలం



నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామ ప్రజలందరికి భోగి, సంక్రాంతి , కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క శేఖర్. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క శేఖర్ మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగ, రైతన్నలతో పాటుగా అన్ని వర్గాల ప్రజల ఇంట సిరులు, సంతోషం తీసుకురావాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనసారా, కోరుకుంటూ, గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు

**- తెలంగాణ మైన్స్%డ%సాండ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి దామోదర్**

**తెలంగాణ**



తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ భోగి మకర సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ మైన్స్%డ% సాండ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి దామోదర్.
ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి దామోదర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ,అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపి, సుఖసంతోషాలతో విలసిల్లాలని మనసారా కోరుకుంటూ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే, సంక్రాంతి పండుగ అందరికీ ఆనందాన్ని పంచాలని, భోగి, భోగ భాగ్యాలు, సంక్రాంతి సందడి, కనుమ మధురమైన జ్ఞాపకాలను తెచ్చిపెట్టాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అనధికారులు, అభిమానులకు పేరుపేరునా మరొక్కసారి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు

**-బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, డిఎల్ఎఫ్ ఫౌండేషన్ చైర్మన్ దాసరి లవలేష్**

తెలంగాణ



తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ భోగి మకర సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, డిఎల్ఎఫ్ ఫౌండేషన్ చైర్మన్ దాసరి లవలేష్
ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, దాసరి లవలేష్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ,అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపి, సుఖసంతోషాలతో విలసిల్లాలని మనసారా కోరుకుంటూ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే, సంక్రాంతి పండుగ అందరికీ ఆనందాన్ని పంచాలని, భోగి, భోగ భాగ్యాలు, సంక్రాంతి సందడి, కనుమ మధురమైన జ్ఞాపకాలను తెచ్చిపెట్టాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అనధికారులు, అభిమానులకు పేరుపేరునా మరొక్కసారి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న లయన్స్ క్లబ్ సభ్యులు




సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సిద్దిపేట జిల్లా గజ్వేల్ లయన్స్ క్లబ్ సభ్యులు , ఈ సందర్భంగా లయన్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ మాట్లాడుతూ మహంకాళి అమ్మవారి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని, అమ్మవారిని వేడుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో లయన్ నేతి శ్రీనివాస్, లయన్ గుడాల రాధాకృష్ణ, లయన్ అమర నాగేందర్, లయన్ ఎల్లం రాజు తదితరులు పాల్గొన్నారు

# సిద్దిపేట జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు పదవి ఎవరికో??

**-సిద్దిపేట జిల్లా కొత్త అధ్యక్ష పరీక్షలో గజ్వేల్ బీజేపీ**
**-జిల్లా పార్టీ అధ్యక్ష పదవి కోసం పరిశీలనలో గజ్వేల్ నుంచి గురువారెడ్డి.**
**-మోహన్ రెడ్డిని కొనసాగిస్తారా లేక గురువా రెడ్డిని ఎంపిక చేస్తారా ?**

వ్యవస్థాగతంగా పార్టీని పటిష్ఠం చేసే దిశగా 41 లక్షల పార్టీ సభ్యత్వం సాధించిన తెలంగాణ బీజేపీ తాజాగా మండల పార్టీ అధ్యక్షుల ఎంపిక పూర్తి చేసి ఈ నెలాఖరులోగా అంచెలంచెలుగా రాష్ట్ర కార్యవర్గ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి.
బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న మెదక్ లోక్ సభ పరిధిలోకి వచ్చే సిద్ధిపేటపై అధిష్ఠానం ప్రత్యేక దృష్టి పెట్టింది. ప్రస్తుతం సిద్ధిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడుగా సిద్ధిపేటకు చెందిన గంగాడి మోహన్ రెడ్డి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తాజాగా కొత్త కార్యవర్గాలను ఏర్పాటు చేసే క్రమంలో మోహన్ రెడ్డినే కొనసాగిస్తారా లేక కొత్త నాయకుడికి ఆ బాధ్యతలు అప్పగిస్తారా అన్నది తేలాల్సి ఉంది. తెలంగాణ ఉద్యమానికి కేంద్రమైన సిద్ధిపేట జిల్లాలో బీజేపీ పార్టీకి సమర్థనాయకత్వం కోసం వెతుకుతున్నది. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్, ఆ పార్టీ కీలకనేత హరీశ్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా కావడంతో ఎప్పటికప్పుడు కార్యాచరణ అవసరముంది. మెదక్ ఉమ్మడి జిల్లాగా ఉన్నపుడు గానీ, కొత్త జిల్లా ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు జిల్లా బీజేపీ సారథ్య బాధ్యతలు సిద్ధిపేటకే దక్కినందున ఈసారి తమకు అప్పగిస్తే న్యాయం చేస్తామంటూ గజ్వేల్ నేతలు



వెల్లడిస్తున్నారు. సిద్ధిపేట జిల్లాలో ఉన్న రైతుల సమస్యలు, పేద ప్రజల సమస్యల గురించి ప్రభుత్వంతో, పోలీసు స్టేషన్ సంబంధిత సమస్యలపై గురువా రెడ్డి ముందు ఉండి పార్టీని నడిపిస్తున్నారు. దారం గురువా రెడ్డికి ఈసారి పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఇస్తే బాగుంటుందని గజ్వేల్ శ్రేణులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ క్రమంలో లు ఉన్నట్లు సమాచారం.

# 13 వ వార్డ్ కౌన్సిలర్ సహనాజ్ సమీర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో స్థానిక కౌన్సిలర్ సహనాజ్ సమీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేసిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మాట్లాడుతూ 13వ వార్డులో స్థానిక కౌన్సిలర్ సేహనాజ్ సమీర్ ఆధ్వర్యంలో గత 6 సంవత్సరాలుగా ప్రతి సంక్రాంతికి ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు,ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నాయకులు గంగిశెట్టి రాజు, గాడిపల్లి శ్రీనివాస్, నక్క రాములు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం శ్రీనివాస్, ఆంజనేయులు, ఎడెల్లి శ్రీనివాస్, అజార్,గాజుల శ్రీనివాస్, జంగం రమేష్,అశోక్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# ఐదుగురు యువకులు మరణించడం దురదృష్టం

**-దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ సీఎం కెసిఆర్**

హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :



కొండపోచమ్మ సాగర్ జలాశయంలో దుందృష్టవశాత్తూ నీట మునిగి ఐదుగురు యువకులు మరణించడం పట్ల బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుండి వచ్చిన యువకులు ఈత రాకపోవడం వల్ల నిండుగా వున్న జలాశయంలో మునిగి ప్రాణాలు కోల్పోవడం విచారకరమని తన సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన యువకుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు.
శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ఘనంగా శ్రీ స్వామి వివేకానంద జయంతి వేడుకలు

హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్:



వ్యక్తిత్వవే మనిషిని మహోన్నతునిగా మహనీయునిగా మారుస్తుంది. అలాంటి మహోన్నతమైన వ్యక్తి స్వామి వివేకానంద. ఆలోచన, ఆచరణ, విజయం వివేకానందుని విధానం. వివేకానందుడే యువతకు మార్గదర్శి. యువతలో మంచి ఆలోచనలతో భవిష్యత్తుని నిర్మిస్తే దేశమే ప్రపంచానికి గర్వకారణంగా నిలుస్తుంది. స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ మహోన్నతమైన మహనీయుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిస్కెట్స్, వాటర్ ప్యాకెట్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో స్కై ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ వై సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పావని తదితరులు పాల్గొన్నారు.

# అనాథలు, నిరాశ్రయుల కోసం నిర్విరామంగా 268వ అన్నదాన కార్యక్రమం



హైదరాబాద్,తెలంగాణ సేన :
ఆకలితో అలమటిస్తూ అనాథలు, నిరాశ్రయులు ఎందరో రాష్ట్ర రాజధాని మహానగరం భాగ్యనగరం రోడ్ల పక్కన ఫుట్ పాత్ల మీద జీవనం సాగిస్తున్నారు. స్కై ఫౌండేషన్ ఫౌండర్,చైర్మన్ వై సంజీవ కుమార్ ఆధ్వర్యంలో ఆకలితో అలమటిస్తున్న నిరాశ్రయులు, అనాథలు, అభాగ్యులను హాగుర్తించి వారికీ ఆహారం అందించారు. క్రమం తప్పకుండా నిర్విరామంగా కొనసాగిస్తున్న అన్నదాన కార్యక్రమాలు 268 వ అన్నదాన కార్యక్రమానికి చేరుకుంది. అనాథలను, నిరాశ్రయులను గుర్తించి వారికి ఆశ్రయం కలిపించి, ఆహారం, వైద్యం, బట్టలు అందించింది వారి జీవితం వాళ్ళు బ్రతికేలా ప్రభుత్వం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి చిన్నతరహా కుటీరపరిశ్రమలు నెలకొల్పి హాస్వయం ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని స్కై ఫౌండేషన్ తరపున కోరుతున్నాము. ఈ అన్నదాన కార్యక్రమములో ప్రెసిడెంట్ వై.సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సేవాసభ్యులు నేహా అన్సారీ, అఖిల్, హరీష్, ఇఫ్రాన్హామొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు భోగి ,సంక్రాంతి శుభాకాంక్షలు

**- పొన్నం ప్రభాకర్ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి**




రాష్ట్ర ప్రజలకు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ భోగి ,మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగి పండగ సందర్భంగా వేసే భోగి మంటలు అందరి జీవితాల్లో భోగ భాగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. మకర రాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాలమని ప్రజల జీవితాల్లో ఈ సంక్రాంతి పండుగ సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సంస్కృతి సాంప్రదాయాలు పరిమళించే ఈ సంక్రాంతి ముగ్గులు, గొబ్బెమ్మలతో ప్రతి ఇంటా పండగను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలని సూచించారు. పండగ పూట పిల్లలు పతంగులు ఎగురవేసే సమయంలో పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా తెలంగాణ లో ప్రజా పాలన ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు పోతుందని గుర్తు చేశారు.ప్రతి రైతు కుటుంబం ఆనందంగా గడుపుతున్నారని రైతులకు 2 లక్షల రుణమాఫీ పూర్తి, సన్న వడ్ల కి 500 బోనస్,రైతు భరోసా 12 వేలకు పెంచడం, ఇందిరమ్మ ఆత్మీయ కానుక ద్వారా భూమి లేని వ్యవసాయ కూలీలకు 12 వేల ఆర్థిక సహాయం, కొత్త రేషన్ కార్డులు , ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక ఈ పండగ సందర్భంగా ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# స్వామి వివేకనందుడి ఆశయాలను కొనసాగించాలి

**-సంస్థాన్ లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు**

**-వివేకానంద యువ కేంద్రం అధ్యక్షుడు రాపర్తి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా వివేకనంద జయంతి వేడుకల**



స్వామి వివేకానందుడి ఆశయాలు కొనసాగించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వివేకానంద యువ కేంద్ర అధ్యక్షులు రాపర్తి వెంకటేష్ గౌడ్ అన్నారు.నారాయణపురం మండల కేంద్రంలో ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద యువ కేంద్ర అధ్యక్షుడు రాపర్తి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ వివేకానందుడి ఆశయ సాధనకు వారి యొక్క స్ఫూర్తి ప్రతి ఒక్క యువకునికి మార్గదర్శకం కావాలని ప్రస్తుతం సమాజంలో యువకులు మద్యానికి జూదానికి బానిసలుగా మారుతున్నారని చెడు వ్యసనాలకు దూరంగా ఉండి స్వామి వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,దోనూరు వీరా రెడ్డి,వాయిల పెల్లి మాజీ సర్పంచ్,బచ్చునగోని దేవేందర్ యాదవ్,సర్వేల్ మాజీ సర్పంచ్,భాస్కర్ నరసింహా గౌడ్,బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల లింగస్వామి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు,మందుగుల్ల బాలకృష్ణ,మాజీ సర్పంచ్,కొండ్రెడ్డి నరసింహ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రా రెడ్డి,టిఆర్ఎస్ జిల్లా నాయకులు,పాశం కృష్ణ యాదవ్,తెలంగాణ బిక్షం, పేర రమేష్ ,సిపిఐ గ్రామ కార్యదర్శి చిలువేరు అంజయ్య,స్ఫూర్తి కళాశాల కరెస్పాండెంట్ రాపర్తి సురేష్ గౌడ్,వివేకనంద యువ కేంద్ర,సీనియర్ వివేకానంద యువ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు,సురపల్లి వెంకటేశం,గొల్లూరి యాదగిరి, సీనియర్ సభ్యులు సభ్యులు,రాసల్ల యాదయ్య సాగర్,వంగరి రఘు,బాకారం నాగరాజు,సంగిశెట్టి లక్ష్మీనారాయణ,సురపల్లి శివాజీ, సూరపల్లి జవహర్,బీజేవైఎం మండల శాఖ అధ్యక్షులు,పత్రికా విలేఖరి సింగం కృష్ణ,ఉష్కాగుల గిరి గౌడ్,బిజెపి సీనియర్ నాయకులు,జక్కర్తి బిక్షపతి,కుడాల మహేందర్ రెడ్డి,కట్కూరి వెంకటేష్ గౌడ్, చిలువేరువెంకటేశం,వీరమల్ల ఆంజనేయులు గౌడ్,గూడూరు మంజునాథ్ రెడ్డి,గునిగంటి రాజు గౌడ్,బద్దుల యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# ఏజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**-ఎజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి, లలిత సౌజన్యంతో బహుమతులు ప్రధానం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామంలో ఆదివారం సంక్రాంతి పండుగ పురస్కరించుకొని గ్రామ ఆడపడుచులకు ఏజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగినది. ఈ ముగ్గుల పోటీలలో దాదాపు 60 మంది పాల్గొన్నారు. ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న గ్రామం ఆడపడుచులకు ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి లలితల సౌజన్యంతో వారి కుమారులు ఎలిమినేటి మనోజ్ రెడ్డి, ఎలిమినేటి మణిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ పోటీలలో పాల్గొన్న వారిలో మొదటి బహుమతి గెలుపొందిన శ్రావణి కి 2016/- లు రెండవ బహుమతి గెలుపొందిన మనీషా కు 1016/- లు, మూడవ, నాలుగవ, ఐదవ, ఆరో బహుమతులుగా చీరలు, ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతి ఇవ్వడం జరిగినది. ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా పైల్వాన్ పురం పాఠశాల ఉపాధ్యాయురాలులు పాల్గొని ఆ ముగ్గుల పోటీలను పరిశిలించి ఈ బహుమతులకు ఎంపిక చేయడం జరిగినది. ఎంపిక చేసిన వారికి బహుమతి ప్రధానం చేశారు. అదేవిధంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారికి ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులుగా టిఫిన్ బాక్సులు ప్రధానం చేయడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ నాకు జన్మనిచ్చిన గ్రామంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రతి సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని ఆడపడుచులకు సంక్రాంతి ముగ్గులు పోటీలు నిర్వహిస్తానని ఆయన అన్నారు. అదేవిధంగా ఎన్నో సేవా కార్యక్రమంలో మండల వ్యాప్తంగా చేస్తున్నానని మరిన్ని సేవా



కార్యక్రమాలు చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెఆర్ ఫౌండేషన్ సభ్యులు గ్రామ మహిళలు ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పట్టణంలో మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెన్నయ్య జన్మదిన వేడుకలు.

రాజ్యాంగం రక్షణకై పోరాట యోధుడు, అంబేద్కర్ వాది, నిత్యం ప్రజల కోసం పరితపించే నాయకుడు, మాలల పెద్దన్న గడమండ్ల చెన్నయ్య అని జిల్లా అధికార ప్రతినిధి భూపెల్లి మల్లేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని విశ్రాంతి భవనములో మాల సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గడమండ్ల చెన్నయ్య జన్మదిన వేడుకలు నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత 30 సంవత్సరాల నుండి అంబేద్కర్ ఆశయాల కోసం, దళితుల అభివృద్ధి కోసం, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న నాయకులన్నారు. దళితుల ఐక్యత కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ, దళిత జాతి ఐక్యతను దేశానికి చాటి చెప్తున్నారని తెలిపారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ వెన్నుదన్నుగా ఉంటున్నారని, కాక వెంకట్ స్వామి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాటలో నడు స్తున్నారని అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్ట మధుకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దమ్మ నారాయణ , జిల్లా ప్రధాన కార్యదర్శి మండల రవి, మండల అధ్యక్షులు మాలెం చిన్నన్న, మండల నాయకులు బైరం లింగన్న, బైరం రవి, మినుముల జనార్ధన్, ఆసాది చిన్నయ్య, బబ్బెరి సుధాకర్, మామిడి సందీప్, తోగరు రాజు, మంచాల కుమార్, దాసరి దినేష్, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు.

**-యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు.**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో మండల యూత్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు వాయినాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న యూత్ కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా యూత్ కాంగ్రెన్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్(బక్కి)మాట్లాడుతూ త్యాగాలకు పుట్టినిల్లు దేశ స్వతంత్రం కోసం ప్రాణాలను పణంగా పెట్టినటువంటి నెహ్రూ కుటుంబంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ కుమార్తె నాయనమ్మ రూపంలో పుట్టినటువంటి ధైర్యశాలి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ఎంపీ ప్రియాంక గాంధీ అని అన్నారు ఈ కార్యక్రమంలో.. మాజీ మండల అధ్యక్షులు సంతాజీ, సీనియర్ నాయకులు వెంకటేష్, రమేష్ బాబు, బొంకురి ఐలయ్య, సారయ్య, జగన్ యాదగిరి,సిద్దిపేట జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి దాట్ల ప్రవీణ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శులు, శనిగరపు సాహు, పంజలా అభిలాష్, మండల యూత్ ఉప అధ్యక్షులు, భీంరాజ్, మాణికిరణ్, మాజీ మండల యూత్ అధ్యక్షులు హింగే శ్రీకాంత్,గోడిశాల మండ సుమన్,వినయ్, వెంకట్, ప్రదీప్, కళ్యాణ్, నితిన్, రానప్రతాప్, రవి, సందీప్,ప్రశాంత్, చింటు, బలరాం,ప్రణయ్,తధితరులు పాల్గొన్నారు.

## మాజీ వైస్ ఎంపీపీ వెలిజాల రామచంద్రం తల్లి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



సంస్థాన్ నారాయణపూర్ మండల గుజ్జ గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ వెలిజాల రామచంద్రం తల్లి వెలిజాల లక్ష్మమ్మ దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల నివాళులర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మ%శీ%ధుగుల బాలకృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కరెంటోత్ శ్రీనివాస్ నాయక్,ముద్దంగుల నరసింహ్మ,ఉప్పల లింగస్వామి,మాజీ సర్పంచ్ దోనూర్ జైపాల్ రెడ్డి,ప్రముఖ రెడ్డి,తదితరులు ,పాల్గొన్నారు.

## బోడకుంట మహేష్ స్మారకార్థం కబాడీ పోటీలు



గత 25 సంవత్సరాలుగా వెంకట్రావుపేట గ్రామంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని ప్రతి ఏటా కబడ్డీ పోటీలను నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈ సంవత్సరము బోడకుంటి.మహేష్ గారి స్మారకార్థం వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో ఈ నెల 12,13 మరియు 14 వ తేదీలలో కబడ్డీ పోటీలను నిర్వహించేందుకు తల పెట్టడం జరిగింది. ఇందులో భాగంగా 12 వ తేదీన లక్షట్ పేట ఎస్సై శ్రీ పనాస.రాజయ్య గారి చేతుల కబడ్డీ పోటీలు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహేష్ తండ్రి రమేష్ మరియు కుటుంబ సభ్యులు,గ్రామ పెద్దలు,కాంగ్రెస్,టిఆర్ఎస్,బిజెపి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



నెక్కొండ స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వయనడ్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి శ్రీమతి ప్రియాంక గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ అన్వర్,బొడ్డుపల్లి యాదగిరి, కర్ర చెన్నరెడ్డి,ఉప్పల లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, కొమ్ము కార్తిక్,కోర లక్ష్మణ్,వీరన్న మలోత్ సూర్య,మహమ్మద్ అఫ్జల్, మహమ్మద్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతతో మరింత సేవ చేస్తా

**సామజిక సేవ అవార్డు గ్రహీత లింగంపల్లి వెంకటేష్**



సామజిక సేవా పురస్కారం రావడం అనందంగా ఉందని, మరింత బాధ్యతో సేవా చేస్తానని అవార్డు గ్రహీత లింగంపల్లి వెంకటేష్ పేర్కొన్నారు. మండలంలోని శాంతపూర్ గ్రామానికి చెందిన లింగంపెల్లి వెంకటేష్ కు సామాజిక సేవ పురస్కార అవార్డు దక్కింది. ఈ సందర్భంగా ఆయన ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం హాల్ లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా యూత్ స్పోర్ట్స్ అధికారి సత్యరాజ్ చేతులమీదుగా అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. నేను చేసిన సేవలను గుర్తించి నాకు ఈ అవార్డు ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని ఇకముందు కూడా సామాజిక సేవలో పాల్గొని మంచి మంచి కార్యక్రమలు చేస్తానని అన్నారు. ఈ అవార్డు అందినచిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించిన డాక్టర్ శివకుమార్



పుల్కల్ మండల పరిధిలో గల ముదిమాణిక్యం తండాలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్ పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. గర్భకోష చికిత్సలు. చూడి పరీక్షలు లేగ దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగింది. గోపాలమిత్ర సూపర్వైజర్. అర్జునయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లింగ నిర్ధారణ, ( వీర్యం )గురించి. మరియు లేగ దూడలకు నట్టల నివారణ మందులు ఎప్పుడు ఎప్పుడు త్రాగించాలి. పాల ఉత్పత్తి పశుసంపద పెరగాలంటే లింగ నిర్ధారణ ఏదనూదులు తమ పశువులకు వేయించుకున్నట్లయితే 95. శాతం ఆడ దూడలే పుడతాయని. పశు సంపద పెరుగుతుందని. ప్రతి రైతు కుటుంబంలో రెండు మూడు పాడి గేదలు ఉండాలని. రాబోయే రోజుల్లో పాలకు చాలా డిమాండ్ ఉంటుందని. మనిషి మనుగడ పశుసంపద మీద ఆధార పడవలసిన అవసరం వస్తుందని. కుటుంబంలో చిన్న పిల్లలకు నాణ్యమైన పాలు తాగించాలని. గోపాలమిత్రుల యొక్క సేవలు వినియోగించుకోవాలని పశువుల ఎద లక్షణాలు గుర్తించి సకాలంలో ఏద సుదులు వేయించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గోపాల మిత్రులు డి. మానెయ్య పాల్గొన్నారు

# స్వామి వివేకానంద 162వ జయంతి ఉత్సవాల్లో అవోపా




స్వామి వివేకానంద 162వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నటువంటి టౌన్ ఆవోప అధ్యక్షులు కలకొండ శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి,లగిశెట్టి రవికుమార్ కోశాధికారి సంబు వెంకటరమణ జన్మదిన సందర్భంగా పూలమాలలు సమర్పించిన ఆర్యవైశ్య నాయకులు ఎలిశెట్టి వెంకటేష్ కలకొండ శ్రీనివాసులు గోకారం రాజు వాసు దేవయ్య దోమ శివ పెద్ది రాఘవేందర్ రాచూరి నరసింహస్వామి ఆకుతోట శ్రీధర్, కటకం చంద్రుడు చిదిరే రాజు రాముని నరసింహ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ సేన

సోమవారం ,13, జనవరి, 2025

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



**అనంతపురము ప్రజా వెలుగు దినపత్రిక జనవరి 12:**

రాప్తాడు నియోజకవర్గంలో అనారోగ్యంతో ఆసుపత్రుల్లో వైద్యం పొందిన నలుగురికి ప్రభుత్వం సీఎం సహాయ నిధి కింద రూ. 9.70లక్షలు మంజూరు చేసింది. ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను ఎమ్మెల్యే పరిటాల సునీత శనివారం తన క్యాంపు కార్యాలయంలో బాధితులకు పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న బాధితులు సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే పరిటాల సునీతకు ధన్యవాదాలు తెలిపారు.

# వైసీపీ జిల్లా అధికార ప్రతినిధిగా వెంకట నారాయణ



**అనంతపురము ప్రజా వెలుగు దినపత్రిక జనవరి 12:**

అనంతపురం జిల్లా వైసీపీ అధికార ప్రతినిధిగా శింగనమల మండలం చిన్నజలాలపురం గ్రామానికి చెందిన వెంకట నారాయణ శనివారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో అనంతపురం జిల్లా రైతు విభాగం అధ్యక్షుడిగా చేసిన అనుభవంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. పదవి రావడానికి సహకరించిన నాయకులకు ధన్య వాదాలు తెలిపారు.

## వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడి నియామకం

**అనంతపురము ప్రజా వెలుగు దినపత్రిక జనవరి 12:**



వైసీపీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడిగా శింగనమలకు చెందిన నూర్ మహమ్మద్‌ను నియమిస్తూ ఆ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో సాగునీటి సంఘం అధ్యక్షుడిగా పని చేసినట్లు తెలిపారు. గత అనుభవంతో అందరిని కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పదవి రావడానికి కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు ధర్మవరంలో మంత్రి ఇంటరాక్షన్

**అనంతపురము ప్రజా వెలుగు దినపత్రిక జనవరి 12:**



ధర్మవరంలోని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో నేడు జాతీయ యువజన దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. ఏటా జనవరి 12న స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ కళాశాలల విద్యార్థులతో మంత్రి సత్యకుమార్ యాదవ్ నేరుగా ఇంటరాక్షన్ కానున్నారు.

# గుంతకల్లులో బాలయ్య మాస్ కటౌట్

**అనంతపురము ప్రజా వెలుగు దినపత్రిక జనవరి 12:**

అనంతపురం జిల్లాలో నందమూరి బాలకృష్ణ నటించిన 'డాకు మహారాజ్' సినిమా రచ్చ మొదలైంది. ఆయన ఫ్యాన్స్ రాత్రి నుంచే థియేటర్ల వద్ద హంగామా చేస్తున్నారు. భారీ ఫ్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేసి టాపాసులు కాల్చుతూ డాన్సులతో అదరగొట్టారు. ఇక గుంతకల్లులోని ఓ థియేటర్ వద్ద భారీ కటౌట్ ఏర్పాటు చేసి పూల దండలతో నింపారు. ఈ కటౌట్ చూపరులను ఆకర్షిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా నందమూరి ఫ్యాన్స్ దీనిని వైరల్ చేస్తున్నారు.

# అనంతపురంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**అనంతపురము ప్రజా వెలుగు దినపత్రిక జనవరి 12:**

అనంతపురం టవర్ క్లాక్ పరిధిలో స్వామి వివేకానంద విగ్రహం వద్ద ఆయన జయంతిని ఆదివారం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి మాట్లాడుతూ.. వివేకానంద ఆశయాలను కొనసాగించే దిశగా సంఘం ముందుకు సాగుతుందని తెలిపారు. విద్యార్థి దశ నుంచే వివేకానంద గురించి తెలుసుకోవాలన్నారు. నైతిక విలువలు, దేశభక్తి, పెద్దలపట్ల గౌరవం అలవర్చుకోవాలన్నారు.

## ఆటో డ్రైవర్లకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి

**అనంతపురము ప్రజా వెలుగు దినపత్రిక జనవరి 12:**

అనంతపురం నగరంలోని టవర్ క్లాక్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ఏఐటీయూసీ నాయకులు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయనతో పాటు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, పలువురు ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

# చిన్ననాటి ఉపాధ్యాయుల్ని కలిసిన పడాల రమేష్, వడ్డీ చందర్రావు



**ప్రజా వెలుగు దినపత్రిక సామర్లకోట**

కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గం సామర్లకోట మండలం మాధవపట్నం గ్రామంలో హైస్కూల్ కి విచ్చేసిన చిన్ననాటి వయసులో పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు ని కలిసి సంతోషం వ్యక్తం చేసిన రిపోర్టర్ పడాల రమేష్ దీంతో ఉపాధ్యాయులు ని కలవగానే చిన్ననాటి స్కూల్లో చేసిన ఆగతాయ పనులు ఉపాధ్యాయులు బెత్తముతో కొట్టినవి జ్ఞాపకాలు గుర్తుతెచ్చుకొని చదువు విషయమై వెనకబడ్డ గాని చదువుకోండి చదువుకోండి అని ఉపాధ్యాయులు చెప్పిన వినిపించుకోకుండా చదువు మీద శ్రద్ధ పెట్టనీ పలువురు విద్యార్థులు దీంతో విద్యార్థత కోల్పయమనీ పడాల రమేష్ వాపోయారు ఉపాధ్యాయులు శ్రీనివాసరావు పాఠాలు అప్పచెప్పకపోతే మమ్మల్ని బెత్తంతో కొట్టేవారు అన్నది జ్ఞాపకం చేసుకొన్న పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు పిల్లలు ఏ రీతిగా చదువుకోవాలి చదువుకోవడం వల్ల ఎలాంటి లాభం వస్తుందని పాఠాలు చెబుతూనే ఉంటారు కానీ విద్యార్థులు చదువుకుంటూ వాళ్ళ కాళ్ళ మీద వాళ్లు నిలబడితే మొట్టమొదటిసారిగా సంతోషం వ్యక్తం చేసేది ఉపాధ్యాయులు అని పడాల రమేష్ అన్నా డు ఉపాధ్యాయులు శ్రీనివాసరావుని సాలువ కప్పి పూలమాలతో సన్మానం చేసిన పడాల రమేష్ వడ్డి చంద్రరావు

# ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరిన నాయకులు



**ప్రజా వెలుగు దినపత్రిక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి. జనవరి 12**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎంపీ ఈటెల రాజేందర్ సమక్షంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ కార్పొరేటర్ (టి.ఆర్.ఎస్) పానుగంటి బాబుకి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్. బాబుతో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. మహిళా అధ్యక్షురాలు దనిశెట్టి మాధవి, బీసీ మహిళా అధ్యక్షురాలు అనెమ్మ, బీసీ సంఘం అధ్యక్షుడు సంగెపు శ్రీనివాస్, గనిశెట్టి విశ్వనాథ్, మంచికంటి శేఖర్, సురేష్ ముదిరాజ్, బబ్లు ముదిరాజ్ తో పాటు పలువురు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, బీజేపీ నాయకులు ఏనుగు సురేందర్ రెడ్డి, కమల్, మహేందర్ యాదవ్, రామునాయక్, శంకర్ పలువురు తదితరులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.

# ఎన్ఎండి ఫిరోజ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ముద్దం నాగ నవీన్

**ప్రజా వెలుగు నంద్యాల జిల్లా ప్రతినిధి:**



నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నంద్యాల జిల్లా ఎస్సీ , ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ముద్దం నాగ నవీన్ ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ఫిరోజ్ గారి సహాయ సహకారాలు వల్ల ఈ పోస్ట్ నాకు రావడం జరిగిందని వారి ఆదరాభిమానాలు నాపై ఎల్లవేళలా ఇలాగే ఉండాలని వారిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు.

# కోడి పందేలు చట్ట విరుద్ధం: కలెక్టర్




**అనంతపురము ప్రజా వెలుగు దినపత్రిక జనవరి 12:**

కోడి పందేలు నిర్వహించడం, పాల్గొనడం చట్టరీత్యా నేరమని అనంతపురం కలెక్టర్ డా. వినోద్ కుమార్ అన్నారు. అదివారం బెలుగుప్ప మండలం అంకంపల్లిలో సంబంధిత పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. కోడి పందేలు నిర్వహించడం, అందులో పాల్గొనడం రెండూ నేరమేనన్నారు. ఆలా చేస్తే శిక్షార్హులు అవుతారన్నారు. ప్రజలు ఎవరూ వాటి జోలికి వెళ్లకూడదని సూచించారు.

## లావుడియా వీర నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన నాయకులు

హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం విలేజ్ లో రెండో డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ నగేష్ సురేష్ తండ్రి అయిన లావుడియా వీర నాయక్ ఎనిమిదో రోజు కార్యక్రమంలో గుండ్ల సింగారం నాయకులు పాల్గొని చిత్రపటానికి నివాళులు అర్పించినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాజు నాయక్ ఆకృతి ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ మోహన్ నాయక్ నునావత్ జవహర్లాల్ రమేష్ రమేష్ మురళి నాయక్ బోడ రాజేందర్ కిరణ్ లావుడియా కిషన్ రవినాథ్ రవి దేవరాజ్ హనుమంతు సేవియా రమేష్ రవీందర్ రామచందర్ శుక్లా నాయక్ తేజ రవి వినోద్ యాకూబ్ బాలు అరుణ శారద సునీత బాలాజీ తిరుపతి పనియా మాన్సింగ్ నాయక్ కిషన్ కిరణ్ మొదలైన వారు పాల్గొని నివాళులు %శ్రీ% అర్పించడం జరిగింది

# జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా సేవ్ గ్లోబల్ ఫార్మర్స్ ఫౌండేషన్ ద్వారా అవార్డు పొందిన ఆది రామకృష్ణ

-జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా సేవ్ గ్లోబల్ ఫార్మర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువ రైతులకు అవార్డు సన్మాన కార్యక్రమం

-ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కోదండరాం



**ప్రజా వెలుగు దినపత్రిక ప్రతినిధి జింక గణేష్ జనవరి 12:**

హైదరాబాద్ పట్టణంలో జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని వివేకానంద జయంతి సందర్భంగా రాష్ట్రంలో వివిధ జిల్లాల నుంచి యువ రైతులకు ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఎమ్మెల్సీ కోదండరాం చేతుల మీదుగాఅవార్డులు సన్మాన కార్యక్రమాలు చేయడం జరిగింది ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామానికి చెందిన ఆది రామకృష్ణ కి సన్మానించి అవార్డు ఇవ్వడంతో సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూ నేటి యువతరం నూతన పద్ధతులతో లాభసాటి వ్యవసాయం చేయాలని వినూత్న పద్ధతులతో మార్కెటింగ్ పద్ధతిని ఉపయోగించి లాభాలు వచ్చే విధంగా రైతు కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోదండరాం సేవ్ గ్లోబల్ ఫార్మర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు రవీందర్ రాయుడు కార్యదర్శి శ్రవణ్ సభ్యులు రాజేష్ వివిధ జిల్లాల నుంచి యువ రైతులు పాల్గొన్నారు.

# ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించిన డాక్టర్ శివకుమార్



పుల్కల్ మండల పరిధిలో గల ముదిమాణిక్యం తండాలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్ పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. గర్భకోష చికిత్సలు. చూడి పరీక్షలు లేగ దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగింది. గోపాలమిత్ర సూపర్వైజర్. అర్జునయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లింగ నిర్ధారణ, ( వీర్యం )గురించి. మరియు లేగ దూడలకు నట్టల నివారణ మందులు ఎప్పుడు ఎప్పుడు త్రాగించాలి. పాల ఉత్పత్తి పశుసంపద పెరగాలంటే లింగ నిర్ధారణ ఏదనూదులు తమ పశువులకు వేయించుకున్నట్లయితే 95. శాతం ఆడ దూడలే పుడతాయని. పశు సంపద పెరుగుతుందని. ప్రతి రైతు కుటుంబంలో రెండు మూడు పాడి గేదలు ఉండాలని. రాబోయే రోజుల్లో పాలకు చాలా డిమాండ్ ఉంటుందని. మనిషి మనుగడ పశుసంపద మీద ఆధార పడవలసిన అవసరం వస్తుందని. కుటుంబంలో చిన్న పిల్లలకు నాణ్యమైన పాలు తాగించాలని. గోపాలమిత్రుల యొక్క సేవలు వినియోగించుకోవాలని పశువుల ఎద లక్షణాలు గుర్తించి సకాలంలో ఏద సుదులు వేయించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గోపాల మిత్రులు డి. మానెయ్య పాల్గొన్నారు

# స్వామి వివేకానంద 162వ జయంతి ఉత్సవాల్లో అవాపా




స్వామి వివేకానంద 162వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నటువంటి టౌన్ ఆవోప అధ్యక్షులు కలకొండ శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి,లగిశెట్టి రవికుమార్ కోశాధికారి సంబు వెంకటరమణ జన్మదిన సందర్భంగా పూలమాలలు సమర్పించిన ఆర్యవైశ్య నాయకులు ఎలిశెట్టి వెంకటేష్ కలకొండ శ్రీనివాసులు గోకారం రాజు వాసు దేవయ్య దోమ శివ పెద్ది రాఘవేందర్ రాచూరి నరసింహస్వామి ఆకుతోట శ్రీధర్, కటకం చంద్రుడు చిదిరే రాజు రాముని నరసింహ తదితరులు పాల్గొన్నారు